రిపోర్టర్లు కావలెను
ప్రకాశం జిల్లాలో
'జాతీయ వార్త' తెలుగు దినపత్రికలో
పనిచేసేందుకు ఆసక్తి ఉన్న
రిపోర్టర్లు సంప్రదించగలరు
9908862557

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com





శుక్రవారం | 12-6-2026 | ప్రకాశం | సంపుటి: 3 సంచిక: 698 పేజీలు: 2 వెల: రూ.2



# అనుభవం లేని.. అయ్యవార్లతో.. బోధన

* ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీ
* దోపిడీకి నిలయాలుగా పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు
* పుస్తకాలు, యూనిఫారాలు అమ్మకాలు చేస్తున్న యాజమాన్యాలు
* ఫీజులు సైతం భారీ మొత్తంలో వసూళ్లు
* తక్కువ వేతనాలిస్తూ ఉపాధ్యాయుల నియామకం
* కనీస నిబంధనలు పాటించని యాజమాన్యాలు
* అంతా వ్యాపార దృక్పథమే
* అంధకారంలోకి విద్యార్థుల భవిష్యత్తు
* చోద్యం చూస్తున్న విద్యాశాఖ
* అప్పులు చేసి ఫీజులు కడుతున్న తల్లిదండ్రులు
* తల్లిదండ్రుల్లోనూ రాని మార్పు




**కందుకూరు, జూన్ 12 (జాతీయ వార్త):** విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యాసంస్థలు నేడు దోపిడికి నిలయాలుగా మారుతున్నాయి. కందుకూరు నియోజకవర్గంలోప్రైవేట్ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందుతుందని తల్లిదండ్రులు భావిస్తుంటే, యాజమాన్యాలు మాత్రం తక్కువ జీతాలకే లభించే అనర్హులైన వారిని ఉపాధ్యాయులుగా నియమిస్తున్నాయి. ప్రాథమిక స్థాయికి డీఈడీ, ఉన్నత తరగతులకు బీఈడీ అర్హత ఉండాలన్న నిబంధన ఉన్నా, కేవలం ఇంటర్, డిగ్రీ చదివిన వారితోనే పాఠాలు చెప్పిస్తున్నారు. వ్యాపార దృక్పథంతో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలలో విద్యా శాఖాధికారులు పట్టించుకున్న పాపాన పోవడంలేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల్లో అర్హతలు, అనుభవం లేని ఉపాధ్యాయులతో బోధన కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. తమ పిల్లలకు మంచి విద్యను అందించాలనే ఉద్దేశంతో ప్రైవేట్ స్కూళ్ల ప్రచార ఆర్భాటాన్ని నమ్మి చాలామంది తల్లిదండ్రులు వాటివైపు మొగ్గు చూపు తున్నారు. ప్రైవేట్ పాఠశాలలో తల్లిదండ్రులకుమా స్కూల్లో చేర్పించండి.. మీ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతాం అన్నిచెప్పి పలు ప్రైవేట్ పాఠశాలలో అర్హతలేని ఉపాధ్యాయుల బోధనతో అడ్మిషన్లు చేసుకుంటున్నారు. అయితే ఎలాంటి ట్రైనింగ్ లేకున్నా, కేవలం అకాడమిక్ అర్హతలతోనే ఉపాధ్యాయులుగా నియమిస్తున్నట్లు తెలుస్తోంది. విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందుతుంది. ప్రభుత్వం టెట్, బీఈడీ వంటి కఠిన పరీక్షల్లో నైపుణ్యత గల ఉపాధ్యాయులను నియమిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో భోజనం, విద్యార్థులకు ఉచితంగా అల్పాహారం, పాఠ్యపుస్తకాలు వంటి వసతులను కూడా ప్రభుత్వం కల్పిస్తుంది. అయినా ఇవేవీ తల్లిదండ్రులకు కనిపించకపోవడం శోచనీయం. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం అర్హత గల ఉపాధ్యాయులున్న పాఠశాలలను ఎంచుకోవాలని విద్యావేత్తలు కోరుతున్నారు.

## ప్రకాశం




# కూటమి బహిరంగ సభకు సర్వం సిద్ధం

**✻ ఏర్పాట్లు పరిశీలించిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ✻ నేతలతో సమీక్ష**

**కందుకూరు, జూన్11 (జాతీయ వార్త):**కూటమి కూటమి ప్రభుత్వ పాలన రెండేళ్లు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం' పేరిట చంద్రగిరి నియోజకవర్గం దామినేడు వద్ద శుక్రవారం ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ , బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా, పార్టీ ఆదేశాలతో గురువారం దామినేడు వద్ద బహిరంగసభ ఏర్పాట్లను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పర్యవేక్షించారు. అనంతరం పుంగనూరులో, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డితో కలిసి.... పార్టీ ముఖ్య నేతలతో ఇంటూరి నాగేశ్వరరావు సమావేశమయ్యారు. బహిరంగ సభకు పుంగనూరు నియోజకవర్గం నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లేలా నేతలతో



చర్చించారు. పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల సభ్యులు, గ్రామస్థాయి నేతలు సమన్వయంతో పనిచేసే, సభకు భారీగా తరలివచ్చేలా పనిచేయాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు సూచించారు.





### నేడు కూటమి ప్రభుత్వం
## రెండేళ్ల విజయోత్సవ ర్యాలీ

**కందుకూరు, జూన్11 (జాతీయ వార్త):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా కందుకూరు పట్టణంలో శుక్రవారం ఉదయం 9.30 గంటలకు.... ఎన్టీఆర్ సర్కిల్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు విజయోత్సవ ర్యాలీ జరుగుతుందని టిడిపి కార్యాలయం గురువారం ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారని నియోజకవర్గంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### కూటమి ప్రభుత్వ పరిపాలనకు
## నిరసనగా నేడు వైసీపీ ర్యాలీ
### బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు, జూన్11 (జాతీయ వార్త):** వెన్నుపోటుకు రెండేళ్లు రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కందుకూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ పరిపాలన నిరసిస్తూ భారీ ప్రజా నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కందుకూరు నియోజకవర్గం వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు బుర్రా. మధుసూదన్ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన పచ్చి అబద్ధాలు మోసాలు దగాతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ప్రజా కంటకంగా మారిందని కూటమి ప్రభుత్వ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు చిదరించుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్క వర్గాన్ని వదిలిపెట్టకుండా కూటమి ప్రభుత్వం ధగా చేసిం దని అన్నారు. మహిళలకు ఆడబిడ్డ నీది ఇస్తామని ఆశ చూపి అమలు చేయ కుండా గోతిలోకి నెట్టినట్టు వ్యవహరించింది. నిరుద్యోగులను భృతి కల్పిస్తా మని హామీ తుంగలో తొక్కి నిరుద్యోగులు ఆత్మహత్య చేసుకుని మృతి చెందే విధంగా కూటమి ప్రభుత్వం ప్రవర్తించిందని అన్నారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ వసతి దీవెన, విద్యా దీవెన, గోరుముద్ద, విదేశీ విద్య,అమ్మ ఒడిని అటకెక్కించిందని అన్నారు. అన్నదాతలకు పెట్టిన పెట్టుబడులు కూడా రాకుండా కనీస మద్దతు ధర కూడా కల్పించలేని దుర్మార్గమైన పరిపాలన కూటమి కొనసాగిస్తుందని దీనిని నిరసిస్తూ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల పూర్తయిన సందర్భంగా వెన్నుపోటుకు రెండేళ్లు కార్యక్రమం నిర్వహిస్తున్నామని. అన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళలు, మేధావులు, రైతులు, కార్మికులు కూలీలు సన్న చిన్న కారు వ్యాపారస్తులు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 12వ తేదీ ఉదయం 10 గంటల నుండి ర్యాలి కనిగిరి రోడ్ పాదిరి బంగ్లా( మెర్సీ స్కూల్ గ్రౌండ్ )నుండి ఓవీ రోడ్డు మీదుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం అనంతరం ముగుస్తుందని ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# యాదవులపై దాడి చేసిన వారిని శిక్షించాలి

**✻ బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి**
**✻ ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్, 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ మిరియం శ్రీనివాసులు డిమాండ్**





**కందుకూరు, జూన్11 (జాతీయ వార్త):** ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలో యాదవ సామాజిక వర్గానికి చెందిన గొర్రెల కాపరులపై జరిగిన దాడి ఘటనను ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ గురువారం ఓ ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. తమ జీవనోపాధి కోసం శ్రమిస్తున్న నిరుపేద పశుపోషకులపై దౌర్జన్యానికి పాల్పడటం అత్యంత అమానుషమైన చర్య అని జేఏసీ అధ్యక్షుడు చిరుమామిళ్ల గోపికృష్ణ యాదవ్ పేర్కొన్నారు.రాష్ట్రంలో యాదవులు మరియు ఇతర బీసీ వర్గాలపై దాడులు, అవమానాలు, వేధింపులు నిరంతరం ఏదో ఒక చోట జరుగుతూనే ఉండటం ఆందోళన కలిగించే అంశమన్నారు. ఇటువంటి ఘటనలు బీసీ వర్గాల్లో అభద్రతా భావాన్ని పెంచుతున్నాయని, బీసీలకు భద్రత లేని కారణంగానే నిందితులు చట్టాన్ని లెక్కచేయకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ, ఒక వర్గాన్ని లక్ష్యంగా చేసుకుని భయభ్రాంతులకు గురిచేసే ఇటువంటి చర్యలను ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు. దాడికి పాల్పడిన వారెవ్వరైనా సరే, వారి రాజకీయ నేపథ్యం లేదా ఆర్థిక పలుకుబడి చూడకుండా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ "గొర్రెల కాపరులపై దాడి చేయడం అంటే యాదవ సమాజం ఆత్మగౌరవంపై దాడి చేసినట్లే. ఈ ఘటనపై పోలీసులు వెంటనే స్పందించి, నిందితులను అరెస్టు చేసి కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలి. బాధిత కుటుంబాలకు పూర్తి రక్షణ కల్పించాలి. ప్రభుత్వం ఈ విషయాన్ని తేలికగా తీసుకుంటే రాష్ట్రవ్యాప్తంగా యాదవ సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టాల్సి వస్తుంది" అని మిరియం శ్రీనివాసులు హెచ్చరించారు.అదేవిధంగా, రాష్ట్రంలో బీసీలు మరియు యాదవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు వెంటనే "బీసీ రక్షణ చట్టం"ను వెంటనే తీసుకురావాలని గోపికృష్ణ యాదవ్ డిమాండ్ చేశారు. బీసీల ప్రాణ, ఆస్తి, ఆత్మగౌరవాలకు చట్టబద్ధమైన రక్షణ కల్పించేలా ప్రత్యేక నిబంధనలతో ఈ చట్టాన్ని అమలు చేయాలని కోరారు.గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీసీ రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకువచ్చి, బీసీలపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి. బీసీలకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా బీసీ సంఘాలతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తాం" అని ఆయన స్పష్టం చేశారు.సామాజిక సామరస్యాన్ని దెబ్బతీసే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రకాశం జిల్లా యాదవ జేఏసీ మరియు 139 బీసీ కులాల జేఏసీ తమ పోరాటాన్ని కొనసాగిస్తాయని వారు తెలిపారు.

# మహిళ హత్య



**లింగసముద్రం, జూన్11 (జాతీయ వార్త):** మండలం పెంట్రాల (తాతా హోటల్) గ్రామం, చీమల పెంటకు వెళ్లే రోడ్డు ప్రారంభంలో జయంపు గోవిందమ్మ (40)ను దారుణంగా హత్య చేశారు. బుధవారం రాత్రి ఇంటి బయట నిద్రపోతున్న ఆమెను కత్తితో దారుణంగా నరికి చంపారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. నెల్లూరు జిల్లా కొండాపురం మండలం సాయిపేట గ్రామానికి చెందిన పాలకీర్తి వెంకటేశ్వర్లు అనే వ్యక్తితో సాయిపేట గ్రామంలోనే సహజీవనం చేస్తుంది. గత కొంతకాలంగా గోవిందమ్మపై అనుమానం పెంచుకున్న వెంకటేశ్వర్లు తరచూ మద్యం సేవించి ఆమెతో గొడవ పడుతూ హింసిస్తున్నాడు. ఇద్దరి మధ్య గొడవలు పెరగడంతో వారం రోజుల క్రితం గోవిందమ్మ సాయి పేట నుండి తల్లిదండ్రుల వద్దకు చేరింది. బుధవారం పెంట్రాలకు వచ్చిన వెంకటేశ్వర్లు గోవిందమ్మను తనతో రావాలని కోరగా అందుకు ఆమె నిరాకరించడంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. అదే రోజు రాత్రి 9 గంటలకు మరోసారి వచ్చి గొడవపడ్డాడు. సుమారు అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో ఇంటి వెనుక భాగంలో బయట నిద్రపోతున్న గోవిందమ్మ కేకలు వేయడంతో గోవిందమ్మ తల్లిదండ్రులు అక్కడికి వెళ్లి చూడగా నిందితుడు వెంకటేశ్వర్లు కత్తితో గోవిందంపై దాడి చేస్తూ కనిపించాడు. ఆ తర్వాత అక్కడి నుంచి వెంకటేశ్వర్లు పరారయ్యాడు. మెడ, చేతిపై నరికి పారిపోయాడు. స్థానికులు



108 కి ఫోన్ చేయగా వారు సంఘటన స్థలానికి వచ్చిన 108 సిబ్బంది గోవిందమ్మ మృతి చెందినట్లు నిర్ధారించారు. గోవిందమ్మ తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని లింగసముద్రం ఎస్సై రాంబాబు తెలిపారు. తన సిబ్బందితో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కందుకూరు డిఎస్పి సుబ్రహ్మణ్యం, గుడ్లూరు సీఐ నరేష్ కుమార్ గోవిందమ్మ మృతదేహాన్ని పరిశీలించారు. కందుకూరు నుండి క్లూస్ టీం వచ్చి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కందుకూరు ఏరియా వైద్యశాలకు తరలించారు. వెంకటేశ్వర్లను అదుపులోకి తీసుకున్నారు. గోవిందమ్మకు కావలికి చెందిన జయంపు రమణయ్యతో వివాహం జరిగింది. 15 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో రమణయ్య మృతి చెందారు దీంతో ఇద్దరు కుమార్తెలను తీసుకొని తల్లి వద్దకు చేరుకుంది. అక్కడే ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తుంది. ఇద్దరు ఆడపిల్లలకు పెళ్లిళ్లు అయిపోయాయి. మహిళను దారుణంగా హత్య చేసిన సంఘటన తెల్లవారి సరికే అందరికీ తెలియడంతో ఒక్కసారి పెంట్రాల గ్రామం ఉలిక్కిపడింది.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546